## మూసీనది

- కృష్ణానదికి ఉపనది. ఈ నది పొడవు 250 కి.మీ.
- రంగారెడ్డి జిల్లా వికారాబాద్ ప్రాంతంలోని అనంతగిరి కొండల్లో పుట్టి హైదరాబాద్ గుండా ప్రవహించి నల్లగొండ జిల్లాలో వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది.
- ఈ నదిపై 1920లో ఉస్మాన్‌సాగర్ డ్యామ్‌ను నిర్మించారు. మూసీనదికి ఉపనదైన ఈ నదిపై 1927లో హిమాయత్ సాగర్ రిజర్వాయర్‌ను నిర్మించారు. ఇది హైదరాబాద్‌కు తాగునీటి వనరుగా ఉంది.
- పూర్వం ఈ నదిని ముచుకుందా నదిగా పిలిచేవారు. తర్వాత మూసీనదిగా మారింది.

# భారతదేశం - నదీ వ్యవస్థ

## ద్వీపకల్ప నదులు

ద్వీపకల్ప నదులను ప్రధానంగా రెండు వర్గాలుగా విభజించవచ్చు. అవి...

- తూర్పు దిశ వైపు ప్రవహిస్తున్న నదులు : గోదావరి, కృష్ణా, పెన్న, కావేరి, మహానది మొదలైనవి
- పశ్చిమ దిశవైపు ప్రవహిస్తున్న నదులు నర్మదా, తపతి, సబర్మతి, లూని మొదలైనవి

### తూర్పు దిశ వైపు ప్రవహిస్తున్న నదులు

## మహానది

- ఇది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రామ్‌పూర్ జిల్లాలో 'సిహావా' అనే ప్రాంతంలో జన్మించి
- ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల గుండా 851 కి.మీ. ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది.
- దీని పరీవాహక ప్రాంతం 1,14,200 చ.కి.మీ., ఇందులో 53 శాతం ఛత్తీస్‌గఢ్‌లోనూ,46 శాతం ఒడిశాలో ఉంది.

## ఉపనదులు

- ఇబ్, సిమోనాథ్, హస్‌దేవ్, మాండ్, జోంక్, ఉంగ్, తెల్.

ప్రపంచంలోని అతి పొడవైన 'హీరాకుడ్ ప్రాజెక్ట్' మహానది పై నిర్మించారు.

## కావేరి నది

- ఇది కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమల్లో కూర్గ్ జిల్లాలో గల బ్రహ్మగిరి కొండల్లో తలకావేరి అనే ప్రదేశం వద్ద జన్మించి, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మీదగా 805 కి.మీ. ప్రయాణించి కావేరిపట్నం వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. కావేరి దక్షిణ కర్ణాటక పీఠభూమి నుంచి తమిళనాడు మైదానంలోకి ప్రవేశించే సందర్భంలో శివసముద్రం జలపాతాన్ని ఏర్పరుస్తుంది. ఇక్కడ 1902లో దేశంలోనే మొదటి జల విద్యుత్ కేంద్రమైన 'శివసముద్రం జల విద్యుత్ కేంద్రం' నిర్మితమైంది.కావేరి నదికి లక్ష్మణ తీర్థ,హేరంగి, హేమావతి, లోకపావని, కబని, సువర్ణావతి, అమరావతి, ఆర్కావతి నదులు ప్రధాన ఉపనదులు. దీని పరీవాహక ప్రాంతం 81,155చ.కి.మీ.ఈ ప్రాంతం తమిళనాడు, కర్ణాటక, కేరళల్లో ఉంది.

## పెన్నానది

- ఇది కర్ణాటకలోని కోలార్ జిల్లాలోని నంది కొండల్లో చేన్నకేశవ కొండవ వద్ద జన్మించి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల గుండా 597 కి.మీ ప్రయాణించి నెల్లూరు జిల్లా ఊటుకూరు వద్ద సముద్రంలో కలుస్తుంది. జయమంగళ్, కుందేర్, సగిలేరు, చిత్రావతి, పాపాగ్ని, చెయ్యేరు దీని ఉపనదులు. తూర్పు వైపు ప్రయాణించియ బంగాళాఖాతంలో కలిసే ఇతర నదులు సువర్ణరేఖ, బ్రాహ్మణి, పొన్నయార్, తామ్రపాణి, వైగి.

## పశ్చిమ దిశవైపు ప్రవహిస్తున్న నదులు

- పశ్చిమదిశకు ప్రయాణించే నదుల్లో నర్మద, తపతి ప్రధానమైనవి. ఇవి వీటతోపాటు సబర్మతి, మహి, లూని నదులు పశ్చిమ దిశగా ప్రయణిస్తాయి. ఇవి పగులు లోయ ద్వారా ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తున్నాయి.

## నర్మదానది

- పశ్చిమానికి ప్రవహిస్తున్న నదులలో నర్మదనది పెద్దది. మధ్యప్రదేశ్‌లోని అమర్‌కంటక్ పీఠభూమిలో పుట్టి, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల గుండా 1312 కి.మీ ప్రయాణించి గల్ఫ్ ఆఫ్ ఖంబట్ వద్ద అరేబియా సముద్రంలో కలుస్తుంది. ఇది వింధ్యా-సాత్పురా పర్వతాల మధ్య ప్రవహిస్తుంది.
- జబల్‌పూర్ సమీపంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'దువాన్ధర్' జలపాతాన్ని ఏర్పరుస్తోంది, మార్బుల్ జలపాతం ఈ నదిపైనే ఉంది.
- నర్మదా నది డెల్టాను ఏర్పరచదు. ఎస్చురీ ద్వారా సముద్రంలో కలుస్తుంది.
- హిరణ్, బర్నా, బంజార్, షార్, షక్కర్, తావా, కుండి మొదలైనవి నర్మదానదికి ముఖ్య ఉపనదులు. ఈనదీ పరీవాహక ప్రాంతం 99,000 చ.కి.మీ కలిగి 97 శాతం మధ్యప్రదేశ్‌లోను 11.5 శాతం గుజరాత్‌లో 1.5 శాతం మహారాష్ట్రలోనూ ఉంది.

## తుంగభద్ర

- కృష్ణానది ఉపనదులలో పెద్దది, ముఖ్యమైనది. ఈ నది పొడవు 531 కి.మీ
- కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో వరాహగిరి పర్వతాల్లో జన్మించిన తుంగ, భద్ర అనే రెండు నదులు కర్ణాటకలోని కూడ్లి వద్ద కలిసి తుంగభద్ర నదిగా ప్రవహిస్తున్నాయి.

## తపతి

- ఇది మధ్యప్రదేశ్‌లోని సాత్పురా పీఠభూమిలో ముల్తాయ్ వద్ద జన్మించి 730 కి.మీ నర్మదా నదికి సమాంతరంగా ప్రయాణించి సూరత్ సమీపంలో అరేబియా సముద్రంలో కలుస్తుంది. తపతి నదికి పూర్ణ, బేతుల్, పట్కి, బోరి, కాప్రా, సిప్రా మొదలైనవి తపతినది ఉపనదులు.

## సబర్మతి

- ఆరావళి పర్వతాల్లో పుట్టి జయసముద్ర సరస్సును తాకుతూ ప్రవహిస్తుంది. దీనికి గిరికర్ణిక అనే పురాతన పేరు ఉంది.

## మహి

- వింధ్య పర్వతాల్లో పశ్చిమ భాగాన జన్మించి గుజరాత్‌లో అరేబియా సముద్రంలో కలుస్తుంది. ఈ నది ఒడ్డున వడోదర నగరం ఉంది.

## లూని

- ఆరావళి పర్వతాల్లో అజ్మీర్ సమీపంలో ఉన్న సాగర్‌లో జన్మించి, పుష్కర్ సరస్సు గుండా ప్రయాణించి, రాణ్ ఆఫ్ కచ్ ప్రాంతంలో ఇంకిపోతుంది.
- ఇది అంతర్ భూభాగ నది. వీటితో పాటు గోవాలో మండవి, జువారి, రాచల్ నదులు, కర్ణాటకలో గంగవల్లి, బౌటి, శరావతి, తాత్రి, నేత్రావతి నదులు, కేరళలో పంబా, పెరియార్, భరత్ పూజ వంటి చిన్న నదులు పశ్చిమ కనుమల్లో పుట్టి పశ్చిమ దిశగా ప్రయాణించి అరేబియా సముద్రంలో కలుస్తాయి.

## తెలంగాణ నదీ వ్యవస్థ

- తెలంగాణలో నదులు సామాజికంగా,ఆర్థికంగా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయి. తెలంగాణలో గోదావరి, కృష్ణా ప్రధాన నదులతో పాటు మంజీరా, ప్రాణహిత, డిండి, మున్నేరు, పాలేరు, మూసీ నదులు ఉన్నాయి.

## గోదావరి

- దేశంలో రెండో అతిపెద్ద నది.మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో త్రయంబకం వద్ద పశ్చిమ కనుమల్లో జన్మించి మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా 1465 కి.మీ. ప్రయాణించి బంగాళాఖాతంలో కలుస్తుంది.
- ఈనది తెలంగాణ రాష్ట్రాన్ని నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద స్పర్శించి తర్వాత మహారాష్ట్ర సరిహద్దుల గుండా ప్రవహిస్తూ, ఆదిలాబాద్ జిల్లా బాసర సమీపంలో పూర్తిగా తెలంగాణలోకి ప్రవేశిస్తుంది.
- తెలంగాణాలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల మీదుగా ప్రయాణించి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో ఉభయగోదావరి జిల్లాల సరిహద్దు గుండా ప్రవహిస్తూ తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.

### తెలంగాణలో గోదావరి నది వెంబడి పుణ్యక్షేత్రాలు

- జ్ఞాన సరస్వతి ఆలయం, బాసర-ఆదిలాబాద్ జిల్లా. నరసింహస్వామి ఆలయం-ధర్మపురి, కరీంనగర్ జిల్లా.

appsc group blogspot.com

కాళేశ్వర–ముక్తేశ్వర స్వామి ఆలయం, కాళేశ్వరం– కరీంనగర్ జిల్లా.

**ఉపనదులు**

- మంజీరా, ప్రాణహిత, మానేరు, శబరి, కిన్నెరసాని.

## కృష్ణా నది

- మహారాష్ట్రలోని మహాబలేశ్వరం వద్ద పశ్చిమ కనుమల్లో జన్మించి, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల గుండా 1400 కి.మీ ప్రయాణించి ఆంధ్రప్రదేశ్‌లో దివిసీమలోని హంసల దీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈనదీ తీరాన శ్రీశైలక్షేత్రం, అలంపూర్ క్షేత్రం, విజయవాడ కనకదుర్గ ఆలయం, అమరావతి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.

**కృష్ణానది ముఖ్య ఉపనదులు**

తుంగభద్ర, భీమ, డిండి, మున్నేరు, మూసీ.




## మంజీరా నది

- గోదావరికి ముఖ్యమైన కుడి ఉపనది. మహారాష్ట్రలోని బాలాఘాట్ పర్వత శ్రేణుల్లో పుట్టి మహారాష్ట్ర, కర్ణాటకలో ప్రయాణించి తెలంగాణలోకి మెదక్ జిల్లా కంగ్టి మండల గౌడ్‌గావ్ వద్ద ప్రవేశిస్తుంది. మెదక్, నిజామాబాద్ జిల్లాల గుండా ప్రయాణించి నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద గోదావరి నదిలో కలుస్తుంది. ఈ నది మీద 1923లో నిజామాబాద్ జిల్లాలో అచ్చంపేట, బంజపల్లె గ్రామాల మధ్య నిజాంసాగర్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ నది మీద మెదక్ జిల్లాలో సింగూరు రిజర్వాయర్ నిర్మించారు. ఈ జలాశయం మెదక్ , నిజామాబాద్ జిల్లాలకు, జంటనగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు ప్రధాన తాగునీటి వనరుగా ఉంది.

## ప్రాణహిత

- గోదావరికి నదికి ఉపనది
- వైన్‌గంగా, వార్ధా నదుల కలయికతో పుట్టిన నది
- **ఉపనదులు:** వైన్‌గంగా, వార్ధా, పెన్‌గంగా
- మహారాష్ట్రలో అజంతా శ్రేణిలో పుట్టిన పెన్‌గంగా, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల గుండా ప్రయాణించి మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా వాధా వద్ద వార్ధానదిలో కలుస్తుంది. ఆ తర్వాత వార్ధానదిగా ప్రవహిస్తుంది.
- మధ్యప్రదేశ్‌లో సాత్పూరా పర్వత శ్రేణిలో పుట్టిన వైన్‌గంగా, వార్ధానదులు ఆదిలాబాద్ జిల్లా కౌటాల సమీపంలో తుమ్మిడి హట్టి వద్ద కలిసి ప్రాణహితగా ప్రవహిస్తున్నాయి.
- ఆ తర్వాత ప్రాణహిత నది ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా సరిహద్దుల గుండా ప్రయాణిస్తూ కరీంనగర్ జిల్లా కాళేశ్వరం వద్ద గోదావరిలో కలుస్తుంది.
- కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతి నదులు సంగమించడం వలన ఈ ప్రాంతం త్రివేణి సంగమంగా ప్రఖ్యాతిగాంచింది.

## మానేరు

- గోదావరి నదికి ఉపనది
- కరీంనగర్ జిల్లాలో ప్రవహించే ఈ నది మహదేవపురం మండలంలో గోదావరిలో కలుస్తుంది.
- ఈ నదిపై కరీంనగర్ జిల్లా అలుగునూరు వద్ద దిగువ మానేరు జలాశయం, గంభీరావుపేట మండలం నర్మల్ వద్ద ఎగువమానేరు జలాశయం నిర్మించారు.

## శబరి

- గోదావరికి ఉపనది
- ఒడిశాలోని తూర్పు కనుమల్లో సింకారం పర్వతశ్రేణిలో జన్మించి, రాష్ట్రంలోకి ప్రవేశించి ఖమ్మం జిల్లా కూనవరం వద్ద గోదావరిలో కలుస్తుంది.
- ఈ నదిని ఒడిశాలో కోలాబ్ నది అని కూడా పిలుస్తారు.
- శబరికి ఉపనది సీలేరు.

## కిన్నెరసాని

- గోదావరికి ఉపనది
- వరంగల్ జిల్లాలో పుట్టి, ఖమ్మం జిల్లా బూర్గంపాడు వద్ద గోదావరిలో కలుస్తుంది.
- ఈ నదిపై పాల్వంచ మండలం యానంబయలు వద్ద కిన్నెరసాని ప్రాజెక్టు నిర్మించారు.
- ఇది కొత్తగూడెం థర్మల్ విద్యుత్‌కేంద్రం నీటి అవసరాలు తీరుస్తున్నది

## తాలిపేరు

- గోదావరికి ఉపనది
- ఛత్తీస్‌గఢ్‌లో పుట్టి, ఖమ్మం జిల్లా చర్ల మండలం పూసుగుప్ప వద్ద తెలంగాణలోకి ప్రవేశించి, చర్ల మండలం తేగడ వద్ద గోదావరిలో కలుస్తుంది.
- ఈ నదిపై చర్ల మండలం పెద్ద మిడిసిలేరు గ్రామం వద్ద తాలిపేరు ప్రాజెక్టు నిర్మించారు.

## మున్నేరు

- కృష్ణానదికి ఎడమ ఉపనది
- వరంగల్ జిల్లా పాకాల ప్రాంతంలో జన్మించి, ఖమ్మం గుండా ప్రయాణించి, కృష్ణాజిల్లా ఏటూరు వద్ద కృష్ణానదిలో కలుస్తుంది.

| నది | పొడవు (కి.మీ) | తెలంగాణ జిల్లాలు |
|---|---|---|
| గోదావరి | 1,465 | నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం |
| కృష్ణా | 1,400 | మహబూబ్ నగర్, నల్లగొండ |
| భీమా | 861 | మహబూబ్‌నగర్ |
| మంజీరా | 724 | మెదక్, నిజామాబాద్ |
| మూసీ | 250 | రంగారెడ్డి, నల్లగొండ |
| పాలేరు | 112 | ఖమ్మం, వరంగల్ |

- పాలేరు, వైరా, ఆకేరు దీనికి ఉపనదులు

## పాలేరు

- మున్నేరు నదికి ఉపనది
- వరంగల్ జిల్లా జనగాం ప్రాంతంలో పుట్టి, ఖమ్మం–కృష్ణా జిల్లా సరిహద్దులో మున్నేరు నదిలో కలుస్తుంది.
- ఈ నదిపై కూసుమంచి మండలం పాలేరు గ్రామం వద్ద పాలేరు ప్రాజెక్టు నిర్మించారు.

## వైరానది

- మున్నేరు నదికి ఉపనది
- ఖమ్మం జిల్లాలోని వైరా, కొణిజర్ల, కామేపల్లి, ఖమ్మం రూరల్, తల్లాడ, కల్లూరు మొదలైన మండలాల్లో ఉన్న మైదాన ప్రాంతాలు, చిట్టడవుల్లోని వాగులు, వంకలు కలిసి వైరానదిగా ఏర్పడింది.
- వైరానది దక్షిణంగా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాలోని కీసర, గండేపల్లి గ్రామాల మధ్యన మున్నేరులో కలుస్తుంది.

appscgroup.blogspot.com